# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

# ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**ప్రచురణార్థం/ప్రసారార్థం :** **విజయవాడ,**
**తేది : 15 జూలై, 2022.**

ఈనెల 13,14 తేదీలలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ సమావేశం ఈ క్రింది సమస్యలపై తీర్మానం చేసింది.

ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలవల్ల గోదావరి తీర ప్రాంత ముంపుకు గురైన ప్రజలకు తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నది. ముంపు గ్రామ పంచాయతీలకు తగిన నిధులు కేటాయించాలి. సచివాలయ సిబ్బంది వలంటీర్లు, పంచాయతీలు సమన్వయం చేసుకొని అన్నిపక్షాల సహకారంతో సహాయ కార్యక్రమాలు చేపట్టాలి. వరద పరిస్థితిపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణం అఖిలపక్ష సమావేశం నిర్వహించాలి.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యుద్ధ ప్రాతిపదికన వరద బాధిత ప్రజలకు సహాయక చర్యలు అందించాలని డిమాండ్ చేస్తున్నాం. రిస్క్యూ టీమ్‌లు బోట్లు పెట్టి వరద బాధిత మండలాలలోని అన్ని గ్రామాల నుండి ప్రజలను తరలించి పునరావాస కేంద్రాలకు చేర్చాలి. పునరావాస కేంద్రాలలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలి. వరద బాధిత గ్రామాలలో ఉన్న ప్రజలకు తక్షణం కుటుంబానికి ఐదు వేల రూపాయల నగదు, 25 కేజిల బియ్యం, కందిపప్పు, నూనె, కిరోసిన్, పాలు, గుడ్లు పంపిణీ చేయాలి. పట్టలు, దోమ తెరలు ఇవ్వాలి. మంచినీటి సరఫరా చేయాలి, మెడికల్ క్యాంపులు పెట్టాలి. పారిశుద్ధ్య చర్యలు తీసుకొవాలి.

వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని రాష్ట్ర కమిటీ కోరింది.

రాష్ట్రంలో ఏప్రిల్, మే, జూన్ మాసంలో సుమారు 32 లక్షల కుటుంబాలు ఉపాధిహామీ కూలీలు చేసిన పనికి నేటికీ బిల్లులు ఇవ్వలేదు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే వరకు ఎదురు చూడకుండా రాష్ట్ర ప్రభుత్వం బిల్లులు తక్షణమే చెల్లించాలని సమావేశం విజ్ఞప్తి చేసింది.

నూతన విద్యా విధానం పేరుమీద కిలోమీటర్ దూరంలో ఉన్న స్కూళ్ళను ఇతర స్కూళ్ళలో విలీనం చేయడాన్ని వ్యతిరేకిస్తూ తల్లిదండ్రులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తున్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ఈ విలీనం ఫలితంగా మారుమూల ప్రాంతాల్లో ఉన్న దళిత, గిరిజన, బలహీనవర్గాలకు చెందిన పేదల పిల్లలు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఏర్పడుతుంది. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం విలీన నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసింది.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి